మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 28.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 123 ‖ వెల (Price) రూ.6.50

శనివారం, సూర్యోదయం: 6-13, సూర్యాస్తమయం: 5-47. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు అశ్వయుజ మాసం తిథి: పౌర్ణమి రాత్రి 1-54 వరకు. నక్షత్రం: రేవతి ఉదయం 7-31 వరకు, తదుపరి అశ్విని తెల్లవారుజామున 5-54 వరకు. వర్జ్యం: రాత్రి 2-11 నుంచి రాత్రి 3-40 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-13 నుంచి ఉదయం 6-59 వరకు. అమృతకాలం: రాత్రి 11-11 నుంచి రాత్రి 12-40 వరకు. కోజాగరి పౌర్ణమి. ఆకాశ దీపోత్సవం.

ఖమ్మం జిల్లా పాలేరులో శుక్రవారం జరిగిన ప్రజాఆశీర్వాద సభకు భారీగా హాజరై బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న జనం

కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక గతే

మూటలకు, మాయమాటలకు లోబడితే.. ఓడేది ప్రజలే : కేసీఆర్

ఖమ్మం జిల్లాలో ఇద్దరు నాయకులకు డబ్బుందన్న అహంకారం. ఎవరినైనా కొనగలం.. ఏదైనా చేయగలం అనుకుంటరు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు కూడా తొక్కనీయరట. ప్రజలు తలుచుకుంటే వాళ్ల సంగతేంది? దుమ్ములేపరా? నాలుగు పైరవీలు, నాలుగు కాంట్రాక్టులు చేసుకుని.. డబ్బు మదంతో ప్రజలనే కొంటం.. ప్రజాస్వామ్యాన్నే కొంటమని అహంకారంతో మాట్లాడుతున్నరు. నమ్మితే దెబ్బ తింటం.. ఎటూ కాకుండా పోతం.

2014లో ఓడిపోయి తుమ్మల ఇంట్లో మూలకు కూసుంటే నేను పిలిచి మంత్రి పదవి ఇచ్చిన. ఎమ్మెల్సీని చేసిన. పాలేరులో ఉపఎన్నిక వస్తే నిలబెట్టి, గెలిపించిన. ఇదంతా ప్రజలకు తెలుసు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను తుమ్మలకు అప్పగిస్తే.. పార్టీకి ఆయన చేసింది గుండుసున్నా. ఒక్క ఎమ్మెల్యేనూ గెలిపించలేకపోయిండు. బీఆర్ఎస్‌కు తుమ్మల అన్యాయం చేసిండా? తుమ్మలకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందా? ప్రజలు ఒక్కసారి ఆలోచించాలె. -సీఎం కేసీఆర్

- పదవుల కోసం పార్టీలు, మాటలు మారుస్తున్నరు
- డబ్బు మదంతో ప్రజాస్వామ్యాన్ని కొంటామంటున్నరు
- పార్టీ మారేటోళ్లను నమ్మితే నట్టేట ముంచుతరు
- పిలిచి అవకాశమిస్తే అన్యాయం చేసింది తుమ్మలనే
- 60 ఏండ్ల తెలంగాణ గోసను పదేండ్లలో తీర్చినం
- తండాల్లో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి తాండవిస్తున్నది > 2
- కర్ణాటకలో కరెంటు లేక పొలాలు ఎండుతున్నయ్
- ఆ దుస్థితి మనకు రావొద్దంటే ఆలోచించి ఓటెయ్యాలె
- పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేట సభల్లో కేసీఆర్

బీసీలకు మళ్లీ మొండిచెయ్యే

- రెండో జాబితాలో కేవలం 8 మందికే టికెట్
- బీసీ నేతల వినతిని పట్టించుకోని అధిష్ఠానం
- అదే సమయంలో కొత్తవారికి రెడ్‌కార్పెట్
- 19 మంది పారాచ్యూట్ నేతలకు టికెట్లు
- 2 జాబితాల్లో 30 మంది జంప్ జిలానీలకు!
- ఉదయం చేరినోళ్లకు సాయంత్రం టికెటిస్తారా?
- ఐదేండ్లు పార్టీ జెండా ఎందుకు మోయాలె?
- అధిష్ఠానం తీరుపై రగిలిపోతున్న సీనియర్లు
- ఇదేనా కాంగ్రెస్ పార్టీ నైతికత?: జీ నిరంజన్
- ఆదిలాబాద్‌లో కందిని ఓడిస్తాం: సాజిద్‌ఖాన్

హైదరాబాద్, అక్టోబర్ 27(నమస్తే తెలంగాణ): అనుకున్నదే అయింది.. ఒకటి రెండు రోజుల క్రితం పార్టీలో చేరిన నేతలకే పెద్దపీట వేసిన కాంగ్రెస్ అధిష్ఠానం బీసీ నేతలను పక్కకు నెట్టింది. ఈ దెబ్బతో పార్టీలో బీసీలకు దిక్కూదివాణం లేదన్న విషయం మరోమారు తేటతెల్లమైంది. బీసీ నేతల్లో కాస్తోకూస్తో ఉన్న నమ్మకాన్ని శుక్రవారం పార్టీ పెద్దలు పూర్తిగా తుడిచేశారు. 45 మంది అభ్యర్థులతో రెండో జాబితా విడుదల చేసిన కాంగ్రెస్ అందులో 8 అంటే 8 మంది బీసీ నేతలకు మాత్రమే చోటిచ్చింది. ఇలా వచ్చి అలా కండువా కప్పుకున్న 19 మంది ప్యారాచూట్ నేతలకు మాత్రం వచ్చిందే లేటన్నట్టు సీట్లు కేటాయించింది. తొలి జాబితాలో 12 మంది బీసీ నాయకులకు సీట్లు ఇచ్చినప్పటికీ అందులో చాలావరకు ఓడిపోయే స్థానాలే ఉండటం గమనార్హం. మొత్తంగా ఇప్పటి వరకు 100 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన కాంగ్రెస్ అందులో 20 మంది బీసీలకు > 3వ పేజీలో

ఎన్నారై ఝాన్సీకి భారీ షాక్

పౌరసత్వం దరఖాస్తు తిరస్కరణ
ఈ నెల 4న నోటీసు ఇచ్చిన కేంద్రం
ఏడాది నివసిస్తేనే సిటిజన్‌షిప్ అర్హత
పాలకుర్తిలో కాంగ్రెస్‌కు భంగపాటు > 4

మళ్లీ పెరిగిన ఉల్లి ధర > 10

నిన్నటిదాక టమాట.. ఇప్పుడు ఉల్లి ఘాటు
రిటైల్ మార్కెట్‌లో కిలో 50 నుంచి 80 రేటు మరింత పెరుగుతుందని అంచనా
ఇప్పటికే ఆకాశాన్నంటిన నిత్యావసరాలు
బీజేపీ పాలనలో ప్రజల బతుకు ఆగమాగం
పెట్రో ధరల పెంపుతో సామాన్యుడిపై భారం

కరీంనగర్ కలెక్టర్, సీపీ బదిలీ > 7

భారత్ స్థావరాలపై పాక్ కాల్పులు

కశ్మీర్ సరిహద్దుల్లో 7 గంటలపాటు మోర్టార్ షెల్స్ ప్రయోగించిన రేంజర్లు
ఇద్దరికి స్వల్ప గాయాలు > 10
కాల్పులను తిప్పికొట్టిన భారత సైన్యం